# యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు.

## టిడిపి నాయకుడు తాటికొండ బుగ్గ రాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 18:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీని స్థాపించిన వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వవిఖ్యాత నవరస నటనా సార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ తెలుగుదేశం మరపురాని మహానేత యుగ పురుషుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టిడిపి ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు అన్నారు. ఆదివారం స్వర్గీయ నందమూరి 30 వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ విగ్రహానికి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుగ్గ రాముడు మాట్లాడుతూ రాయలసీమ కరువు ప్రాంతానికి తెలుగు గంగ ప్రధాన కాలువలు నిర్మించి రాయలసీమ ప్రజల్లో ఆనందాన్ని నింపి మూడు పూటలా అన్నం తినేందుకు వీలు కల్పించిన అన్నదాత నందమూరి తారక రామారావు అన్నారు. ఆనాటి నుండి నేటికీ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. తెలుగు జాతిని విశ్వవిఖ్యాతాము చేసిన మహానేత అన్న నందమూరి తారక రామారావు అని ఆయన కొనియాడారు. ప్రతి పేదవాడికి మూడు పూటలా అన్నం తినాలని దేశంతో రెండు రూపాయలకే కిలో బియ్యం వేసిన మహానీయుడు అన్నారు. రాష్ట్రంలోనికి మహిళలందరికి అన్నగా భావించి ఆస్తి హక్కు లో ప్రతి మహిళకు వాటా ఇవ్వాల్సిందే అన్నారు. కూడు గూడు గుడ్డ అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది



నెలల్లోనే అధికారం చేపట్టి సంక్షేమ పథకాలతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. తెలంగాణలో పాలనను తొలగించి చట్టం దృష్టిలో అంతా సమానమైన అన్నారు. తెలుగువారి కోసం తెలుగు జాతి కోసం పార్టీ స్థాపించి ఢిల్లీ పునాదులను కదిలించిన ఏకైక మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. తెలుగువారి ఆత్మ ఆత్మ గౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన శకపురుషుడు అన్న ఎన్టీఆర్ అన్నారు. అలాంటి గొప్ప మహనీయుని అడుగుజాడల్లో నేటి తరం యువత ప్రయాణించి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని తాటికుంట తాటికొండ బుగ్గ రాముడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మహేష్ బాబు పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.